టీడీపీతోనే బీసీలకు రక్షణ : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్‌లో బీసీలను అధికార వైసీపీ అణగదొక్కుతుందని, వారికి రక్షణ కల్పించే విధంగా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురు జరుగు తున్న జయహో బీసీ, బీసీ డిక్లరేషన్ ప్రకటన కార్యక్రమానికి నియోజకవర్గ నుండి భారీగా బీసీలు తరలివెళ్లారు. తొలుత వాహనాలకు ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, టీడీపీ నాయకురాలు గల్లా మాధవి, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్‌లు జెండా ఊపి వాహనాలు పంపారు. బీసీలను ఊచకోత కోసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఓటు అనే ఆయుధంతో కోత కొస్తారని హెచ్చరించారు. బీసీలకు రక్షణ చట్టం తీసుకొని రావటం దేశ చరిత్రలోనే ప్రథమం అని, ఈ ఘనత నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలిపారు.

తాడేపల్లి : మంగళగిరి నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి జయహో బీసీ సభకు మంగళవారం వడ్డేశ్వరం గ్రామం నుంచి కాట్రగడ్డ మధు సూదన్‌రావు ఆధ్వర్యంలో సుమారు 35 ఆటోల్లో 600 మంది బీసీ సభకు తరలివెళ్లారు. తాడేపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు చావలి సురేష్, ఈపూరి కోటయ్య (బాబు), బొర్రా కృష్ణ వందన, షేక్ మస్తాన్ బి, షేక్ నాగూర్ వలి, అబ్రహం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు.

గుంటూరు కార్పొరేషన్: జయహో బీసీ సభకు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా టీడీపీ నాయకులు డా.పెమ్మసాని చంద్రశేఖర్ బయలుదేరగా, లక్ష్మీపురం నుంచి తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నసీర్ కూడా తమ ర్యాలీతో కలిసి భారీ ఊరేగింపుగా 'జయహో బీసీ' కార్యక్రమానికి బయల్దేరి వెళ్లారు. లక్ష్మీపురం నుంచి జిన్నా టవర్ సెంటర్, బీఆర్ స్టేడియం రోడ్డు మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, బస్టాండ్, ఆర్టీసీ కాలనీ, ఆటోనగర్ గుండా జాతీయ రహదారి పైకి వాహన ర్యాలీ చేరుకుంది. చిన, పెద కాకాని మీదుగా నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసిన సభాస్థలి వరకు ర్యాలీ కొనసాగింది. టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి శ్రావణ్ కుమార్ కలిసి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడికి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

నారా లోకేష్ గెలుపు లక్ష్యంతో పనిచేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంతో పనిచేయాలని టీడీపీ, జనసేన పార్టీల తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బా రావు, సామల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం ఉండవల్లిలో టీడీపీ, జనసేన గ్రామ అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు, రాజా రమేష్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. టీడీపీ, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి టీడీపీ, జనసేనలు సమిష్టిగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉండవల్లి గ్రామ టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8న కళా జాగరణ సాంస్కృతిక ఉత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజలే నిజవీరులు.. పజలే నిర్మాతలు... ప్రజలను మించిన వీరులు మహాపురుషులు ఎవరూ లేరని వెల్లడించారు. ప్రజా సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంస్కృతి సంప్రదాయాల కనుమరుగవ్వడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని చెప్పారు. ప్రస్తుతం చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు సెల్‌ఫోన్ బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సంప్రదాయ కళలైన చెక్క భజనలు, తోలుబొమ్మలాట, బుడబుక్కల వేషాలు, కష్టజీవులు తమ కష్టాన్ని మరిచిపోయే విధంగా ఆలపించే జానపద గీతాలు ప్రజల ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందులో భాగంగానే మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన కళా జాగరణ సాంస్కృతిక ఉత్సవాల్లో శ్రీ నాట్యతరంగిణి కూచిపూడి డాన్స్ ఇన్‌స్టిట్యూట్ నాట్యాచారిణి అనూష నాయుడు, భారతి నృత్యాలయం నాట్యాచారిణి పద్మశ్రీ హేమంత్‌కుమార్, సిరిమువ్వ నృత్యానికేతన్ నాట్యాచారిణి ఉషామాధవి, ప్రగతి బాల విద్యాలయం, ప్రతిభ హైస్కూల్, రవీంద్ర భారతి హైస్కూల్ విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు, కోలాట గురువు దాలియ మహిళా బృందంచే కోలాట ప్రదర్శనలు, పముఖ ఇంద్రజాలకులు ఆర్. ఆది నారాయణ ఇంద్రజాల ప్రదర్శనలు ఉంటాయని, అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. ఈ సమావేశంలో తాడేపల్లి విజ్ఞాన కేంద్రం గాదె సుబ్బారెడ్డి, రచయిత, ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకట్రావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు ఆర్‌టీఎన్ పరుచూరి కిరణ్ కుమార్, యార్లగడ్డ సుబ్బారావు, పి.శ్రీలక్ష్మి, డి.కోదండరావయ్య పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను అణచిపెడుతున్న ధోరణులను వ్యతిరేకించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజాస్వామ్యానికి కాపాలాదారులుగా ఉండే పాత్రికేయుల విశ్వసనీ యతను, నైతిక స్థైర్యాన్ని సామధాన దండోపాయాల ద్వారా దెబ్బతీసే ధోరణులను మేధావులు, పౌర సంఘాలు గట్టిగా వ్యతిరేకించాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాభిప్రాయాలను ప్రభావితం చేయగలిగే రంగమే భయానికో, భక్తికో మౌనంగా ఉండిపోతే ప్రజాస్వామ్యానికి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. గొంతు విప్పగలిగిన అతికొద్ది మందిని దేశద్రోహులుగా, కమ్మీలుగా, ప్రభుత్వ వ్యతిరేకులుగా చిత్రించే దుర్మార్గం కొనసాగుతుందని, పాలకుల ఒడిలో కూర్చున్న మీడియాకు తప్ప అన్నింటికీ గడ్డుకాలమే కొనసాగుతుందన్నారు. కొత్త నేర చట్టాలు, డిజిటల్ మీడియా చట్టాలు పాత్రికేయుల స్వేచ్ఛకు మరిన్ని సంకెళ్ళు బిగించబోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛ సూచికలో మనదేశం స్థానం పడిపోయిందని, మొత్తం 180 దేశాల పరిశీలనలో భారత్ 161వ స్థానంలో ఉందని, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక కంటే దిగువన ఉండటం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

CHANGE OF NAME

I, **BODAPATI KOTESWARA RAO** (Old Name), S/o. Bodapudi Hanumantharao, Resident of Door No. 13-88, Sudha Vari Palem, Chilakaluripet, Guntur District - 522616, Andhra Pradesh. I have changed my name as **BODAPUDI KOTESWARARAO** (New Name) S/o. **BODAPUDI HANUMANTHARAO**, Hereafter my name is known as **BODAPUDI KOTESWARARAO** (New Name) S/o. **BODAPUDI HANUMANTHARAO.**

CHANGE OF NAME

I, **BODAPATI MALLESWARI** (Old Name), W/o. **BODAPUDI KOTESWARARAO**, Resident of Door No. 13-88, Sudha Vari Palem, Chilakaluripet, Guntur District - 522616, Andhra Pradesh. I have changed my name as **BODAPUDI MALLESWARI** (New Name) W/o. **BODAPUDI KOTESWARARAO**, Hereafter my name is known as **BODAPUDI MALLESWARI** (New Name) W/o. **BODAPUDI KOTESWARARAO.**

సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శ : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో ఫిబ్రవరి 26వ తేదిన హత్యకు గురైన ఎస్సీ యువకుడు నాలాది సాంబశివరావు కుటుంబ సభ్యులతో మంగళవారం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. కలెక్టర్ మృతుని తల్లి నాలాది విశ్రాంతమ్మ, సోదరుడు మునికుమార్, అక్క లావణ్యలను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అధైర్య పడవద్దన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు మానిటరీ రిలిఫ్ రూ. 8,25,000 లలో మొదటి విడతగా 50 శాతం రూ.4,12,500లను మంజూరు చేస్తూ కలెక్టర్ ఉత్వర్వులు జారీ చేశారు. మానిటరీ రిలిఫ్ రెండవ విడత 50 శాతంను చార్జిషీటు దాఖలు చేయ్యగానే మంజూరు చేయటం జరుగుతుం దన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మృతుని తల్లికి పెన్షన్, ఇతర ప్రయోజ నాలను అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో పెద్ది రోజా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదన రావు పాల్గొన్నారు.

7న తలపెట్టిన బహిరంగ సభ వాయిదా

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 7న గుంటూరులో తలపెట్టిన బహిరంగ సభను వాయిదా వేసినట్లు కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి తెలిపారు. గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని బహిరంగ సభను వాయిదా వేయడం జరిగిందని, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర రాజధాని పట్ల, పునర్విభజన అంశాలపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని, త్వరలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ఇన్‌చార్జ్ జంగా గౌతం, జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, చుక్కా చంద్రపాల్, జగన్‌మోహన్ రెడ్డి, అంబటి రత్తయ్య, వెంకట్ రెడ్డి, సుధీర్ బాబు, చెన్నంశెట్టి సాంబశివరావు, ఆరిఫ్, మల్లెల మోషే, అయూబ్ పాషా, సయ్యద్ జాని గోల్డ్, గౌసియ, దేవరపు శ్రీనివాస్, బోడపాటి శ్రీను, కమాలుద్దీన్, బిల్లా సునీల్, సుభాని, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 16వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే అధికారులను కోరారు. మంగళవారం దేవస్థాన ప్రాంగణంలో సమన్వయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం ఉండాలని కోరారు. ఏర్పాట్లలో భాగంగా మున్సిపల్, వైద్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులందరూ స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనిచేయాలని సూచించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రిని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సహాయ కమిషనర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి, ఎంటీఎంసీ డీఈ కృష్ణారెడ్డి, నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ రవికాంత్, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.అనూష తదితర శాఖల అధికారులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

పరిశోధనలు, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టండి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులందరూ పరిశోధనలు, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టండని యూఎస్ఏలోని డబ్ల్యూఏఎంఎస్ లైట్ ఫెల్లో ప్రెసిడెంట్ అండ్ సీఈవో, ఐఈఈఈ లైఫ్ ఫెల్లో డాక్టర్ సుధాకర్ రావ్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈసీఈ ఆధ్వర్యంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫండమెంటల్స్, అనాలిసిస్, డిజైన్, ఫ్యాబ్రికేషన్ అండ్ టెస్ట్ ఆఫ్ అడ్వాన్స్ యాంటి నాస్ ఫర్ స్పేస్, ఏయిర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన్స్' అనే అంశంపై అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సుధాకర్ రావ్ మాట్లా డుతూ ఆవిష్కరణ అనేది ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు రోజువారి దినచర్యగా ఉండాలన్నారు. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థికి లెర్నింగ్, అప్లై, డెవలప్, ఇన్నోవేట్, లీడ్ చేసేటటు వంటి ఐదు గుణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సిస్టమ్స్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, మెకానికల్, టెస్ట్ అండ్ కస్టమర్ అండర్‌స్టాడింగ్ వంటి క్రిటికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. పులివెందులలోని జేఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఎప్పుడూ ఒకే విధంగా మూస ధోరణిలో పనులు చేసుకుంటూ వెళితే కొన్నాళ్లకే విద్యార్థులకు బోరు కొట్టేస్తుందన్నారు. పరిధిని దాటి సులువైన పద్ధతుల కోసం ఆలోచించాలన్నారు.సృజనాత్మకంగా చేయడానికి ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో యూఎస్ఏలోని నాసా/ జేపీఎల్ సీనియర్ ఇంజినీర్ డాక్టర్ నాసెర్ చహత్, యూఎస్ఏలోని నాసా/జేపీల్ యాంటీనా ఇంజినీర్ డాక్టర్ గౌరాంగి గుప్త, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ళ రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేసిన నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శారదాకాలనీ, బొంగరాల బీడు లూర్దు హైస్కూల్‌లో నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా నియోజకవర్గంలో లబ్దిపొందిన ప్రజలకు ఇళ్లు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి నూరి ఫాతిమా పాల్గొని ఇళ్లు రిజిస్ట్రేషన్ పట్టాలు లబ్దిదారులకు అందజేశారు. అనంతరం నూరి ఫాతిమా మాట్లాడుతూ వైసీపీ పాలనలో తూర్పు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఇప్పటికే పెద్దఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ పూర్తి కాగా ఇళ్ల నిర్మాణాలు కూడా శరవేగంగా జరుగుతు న్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, కార్పొరేటర్లు దుపాటి వంశీ, పాపతోటి అంబేడ్కర్, డివిజన్ అధ్యక్షులు సాల్మన్, చిదర్ల రాజేష్, నరసరావుపేట అసెంబ్లీ పరిశీలికులు గులాం రసూల్, వైసీపీ నాయకులు రమణయ్య, చిలక రమేష్, నంబరు మహేష్, దుపాటి అనిల్, నూనె వెంకట్, వినుకొండ వినోద్, యసమ్మ, లక్ష్మీ, గంట మరియమ్మ, పచాల మరియమ్మ, కోలా అన్నపూర్ణ, సోడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

డొక్కా భవిష్యత్‌లో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆధునిక జాంభవ మహర్షి, మాజీమంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక రాజేంద్ర నగర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేషనల్ లివర్, గ్యాస్ట్రో అండ్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వై.షేక్ పాల్గొని డొక్కా మాణిక్యవర ప్రసాద్‌కు పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.షేక్ మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరు డొక్కా మాణిక్యవర ప్రసాద్ అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి హృదయాలను చూరగొన్న వ్యక్తి డొక్కా మాణిక్యవర ప్రసాద్ అని కొనియాడారు. మాదిగ జనసేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అనేక రకాలుగా చేయూతనిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో డొక్కా మాణిక్యవర ప్రసాద్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని డాక్టర్ వై.షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వ్యర్థాలను కాలువల్లో కాకుండా సిబ్బందికి ఇవ్వండి

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణ ప్రజలు చెత్తా చెదారాలను మురుగుకాలువల్లో పడవేయకుండా ఇంటికి, షాపుకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని కోరారు. మురుగుకాలువల్లో నీరు సక్రమంగా పారి, దోమలు ఉత్పత్తి కాకుండా ఉంటాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్ అన్నారు. మంగళవారం 40వ వార్డులో మురుగు నీటి కల్వర్టులను పారిశుద్ధ్యం ప్రత్యేక సిబ్బంది చేత శుభ్రం చేయించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా చేరుతున్నందున నీటి ప్రవాహానికి అడ్డుపడి రోడ్లపైకి నీరు వస్తుందని, వాహనదారులకు, ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఎవ్వరూ వ్యర్థాలను మురుగుకాలువల్లో వేయవద్దని ఆమె సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు, తాడిబోయినరమేష్, తోట రఘురాం, ఆకురాతి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ, 7/5 అరండల్ పేట, డోర్ నెం:6-7-11, కాపురస్తులు పడాల రామకోటి రెడ్డి గారి కుమారుడు వెంకట పోన్నశేఖర్ రెడ్డి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, నాక్లయింటు పేరిటిన ఉన్న, గుంటూరు డి.& సబ్.డి., పెదకాకాని గ్రామ డి.నెం.995 లో యు.12-33 సెంట్లు మింజుమలె వేయించిన ప్లాను దాఖల ప్లాటు నెం.443 లో చ.గ.400లు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం:7028/1986,డి:24-07-1986న యస్.ఆర్.ఒ. గుంటూరులో రిజిష్టరు కాబడిన దస్తావేజు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకోని డి:01-03-2024న అరండల్ పేట 9వ లైనులో జిరాక్స్ కొసం వెళ్ళి చూసుకొనగా కనిపించలేదు.ఆ చుట్టు ప్రక్కల ఎంత విచారించినను దొరికియుండలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.అట్లు గాక సదరు దస్తావేజును దుర్వినియోగ పరచిన యెడల నాక్లయింటు తీసుకోను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

P.V. శ్రీరామ్ రెడ్డి, అడ్వకేట్,
2వలైను మల్లారెడ్డి నగర్,ఏ.టి.అగ్రహారం,
గుంటూరు, సెల్: 9059909599

ఆల్ రౌండర్‌గా ఉంటేనే సక్సెస్ : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విద్యార్థులు ఆల్ రౌండర్‌గా, టీమ్‌గా పనిచేసినప్పుడే సక్సెస్ వస్తుందని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. పుల్లడిగుంట వద్ద ఉన్న ప్రియదర్శిని ఇన్స్ టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ అండ్ మేనేజ్‌మెంట్ ఆవరణలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి డాక్టర్ పెమ్మసానితో పాటు ప్రత్తి పాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని, వ్యక్తిగత ప్రేరణ, క్రమశిక్షణ ఉన్న ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకోగలరని చెప్పారు. ఓటేసే ముందు ప్రతీ ఒక్కరు వ్యక్తిగతంగా ప్రశ్నించుకొని, ఎవరైతే సమాజానికి ఉపయోగపడతారో ఆలోచించి మరీ ఓటేయాలని కోరారు. కళాశాల చైర్మన్ చందురామారావు, ప్రిన్సిపల్ చందుబాబు పాల్గొన్నారు.

సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టే అధికారం మీకెక్కడిది?

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రానికి పూజా మందిరం లాంటి సెక్రటేరియట్‌ను రూ.350 కోట్లకు తాకట్టు పెట్టారని, ప్రజాధనంతో నిర్మించిన సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టే అధికారం ఎవరిచ్చారని వైసీపీ ప్రభుత్వాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏది కనబడ్డా తాకట్టు పెట్టి లక్షలాది రూపాయాల అప్పు తెస్తూ ప్రజలపై మెనుభారాన్ని మోపుతున్నాడని, చివరికి రాష్ట్రంలోని గనులను కూడా వదలలేదని ఆమె విమర్శించారు. బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర హెడ్ క్వార్టర్స్ ఇన్‌చార్జ్, ప్రజాపోరు గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ మకుటం శివ అధ్యక్షతన 'ప్రజాపోరు' బహిరంగ సభ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలోని బళ్లారి రాఘవ ఓపెన్ ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పురంధేశ్వరి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి భస్మాసురుడిలా రూ.12 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ప్రజలను భస్మం చేశాడని మండిపడ్డారు. రైతులకు రూ.13,500 ఇన్‌పుట్ సబ్సిడీ, ధరల స్థిరీకరణ నిధి, శీతల గిడ్డంగుల నిర్మాణం వంటి వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ విద్వేష పూరిత దోరణి వల్ల కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాక, పెట్టుబడులు రాక, యువతకు మన రాష్ట్రంలో ఉపాధి అవకాశాలే కరువై వలస వెళ్లవలసి వస్తోందన్నారు. రాజధాని డిజైన్ లేకపోయినా, డీపీఆర్ ఇవ్వకపోయినా కూడా అమరావతే రాజధాని అని నిర్ణయం తీసుకుని కేంద్రం రూ.2500 కోట్లు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, పనమా నరేంద్ర, రామకృష్ణారెడ్డి, చందు సాంబశివరావు, జూపూడి రంగరాజు, యడ్లపాటి రఘునాదబాబు, వల్లూరు జయప్రకాష్ నారాయణ, శనక్కాయల ఉమాశంకర్, పాతూరి నాగభూషణం, తులసి రామచంద్ర ప్రభు, శనక్కాయల అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది జాతీయ పురస్కారాలు-2024కు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఉగాది జాతీయ పురస్కారాలు 2024 సంవత్సరాన్ని పురస్కరిం చుకుని వివిధ రంగాలలో కృషి చేసిన వారు జాతీయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని 'విశ్వ కర్మ సేవ ట్రస్ట్', 'చెరుకూరి సేవ ట్రస్ట్' పురస్కారాలు కమిటీ సభ్యులు శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లోహ, దారు, కాంస్య, శిల్ప, స్వర్ణ రూపకారులు, వ్యవసాయం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, హార్మోనియం, భరత నాట్యం, కూచిపూడి, తోలుబొమ్మలాట, కోలాటం, చిత్రలేఖనం, శిల్పము, నాటకము, జానపదము, మిమిక్రీ, అవధానం, ఆధ్యాత్మిక సేవ, విద్య, వైద్యము, ఇంద్రజాలం, ముఖభినయం, హరికథ, షార్ట్ ఫిలిం, సత్య హరిచంద్ర, బుర్రకథ, ఒగ్గుకథ, ఎల్లమ్మ కథ, కొలాటము, భజనలు, వీది నాటకాలు, రంగస్థల కళాకారులు, వాస్తు, జ్యోతిష్యము, ఆయుర్వేదం, యోగ, గ్రామీణ వైద్యము, సామాజిక సేవ, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ, మురికి వాడల అభివృద్ధి, ప్రత్యేక అవసరాలు కల పిల్లలకు సేవలందిస్తున్న తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, ఫిజియోథెరపిస్టులు, స్పీచ్‌థెరపిస్టులు, సామాజిక సేవ, వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉగాది జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం ఏప్రిల్ 14న గుంటూరులో జరుగుతాయని తెలిపారు. వివరాలకు 9441178030 ఫోన్‌లో సంప్రదించ వచ్చని, ధరఖాస్తులు మార్చి నెలాఖరు వరకు స్వీకరిస్తామన్నారు.

జనన, మరణ ధృవీకరణ పత్రాలలో తప్పులు సరిచేసే ఫీజుకు ఫుల్‌స్టాప్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో జనన, మరణ ధృవీకరణ పత్రాలలోని తప్పులను సరి చేసేందుకు వసూలు చేస్తున్న 100 రూపాయలను ఇక నుంచి చెల్లించాల్సిన అవ సరం లేదని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం జనన, మరణ ధృవీకరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జనన మరణ ధృవీకరణ పత్రంలో తప్పులు సరి చేసేందుకు 100 రూపాయలను ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి ప్రజలు చెల్లించేవారని, ఇక నుంచి ఎవరు కూడా ఆ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. జనన మరణ ధృవీ కరణ పత్రంలో తప్పులు సరి చేసేందుకు వంద రూ. ప్రజలు చెల్లించేవారని, దాని వల్ల సామాన్యులు ఆర్థికంగా నష్టపోతున్నామని ఫిర్యాదులు చేయడంతో ఈ నిర్ణ యం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. జనన మరణ ధృవీకరణ పత్రంలో పేర్లు, చిరునామా, పేరు మార్పిడి విషయాలలో వంటి వాటిని సరి చేయడానికి ప్రజలు అనేక ఇబ్బందులుపడ్డారని, ఈ తప్పులన్నీ తమ సిబ్బంది చేయడం వల్ల ప్రజలపై భారంపడకుండా ఉండేందుకు వంద రూ. వసూలు కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్‌ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ లు ఆషా సజని, గంగమ్మలు పాల్గొన్నారు.

4 కేటగిరీల కార్మికులకు జరిగిన అన్యాయాన్ని సరిచేయండి



విశాలాంధ్ర-గుంటూరు : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు, కమిటీ సభ్యులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆంధ్రప్రదేశ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీకేష్ లత్కర్‌ను వడ్డేశ్వరంలోని వారి కార్యాలయంలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజే శారు. మధుబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెలో ప్రభుత్వంలోని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ అయినా మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీలక్ష్మీ, అధికారులు కార్మిక సంఘాలతో జరిపిన చర్చలలో చేసుకున్న ఒప్పందం ప్రకారం రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న కార్మికులను కేటగిరీలుగా విభజించి జీతాలు పెంచే విషయమై ఒక కమిటీని నియమించడం జరిగిందని చెప్పారు. ఆతరువాత నిర్ణయించిన ప్రకారం 30 కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులలో 4 కేటగిరీల కార్మికులకు కార్మిక సంఘాలు చెప్పిన అభిప్రాయాలకు భిన్నంగా అన్యాయం జరిగిందని, వారిలోటౌన్ ప్లానింగ్, ఎంకరోచ్మెంట్ దళం సభ్యులు, లీక్ వర్కర్లు, నాన్ టెక్నికల్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, చైన్ మెన్‌లను కేటగిరి 2 కిందకు చేర్చి వీరందరికీ రూ.18,500 ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరగా కమిటీ వారు వీరందరినీ కేటగిరి 3లోనే ఉంచి రూ.15 వేలు జీతంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న ప్రకారం త్వరగా ఎన్నికల కోడ్ అమలు అవ్వకముందే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలియమ్స్, సతీష్, నాని తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

జగన్‌మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎం చేద్దాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి తనను, రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతిమా కోరారు. నూరి ఫాతిమా, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ఆధ్వర్యంలో 4వ డివిజన్ కార్పోరేటర్ మహమూద్‌తో కలిసి నందివెలుగు రోడ్ జండాచెట్టు వద్ద 'సిద్ధం' ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. నూరి ఫాతిమా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఈసారి తమను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు తీసుకెళ్ళి గత టీడీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి తేడా వివరించారు. ఏ ఒక్క కార్యకర్తకు కష్టం వచ్చినా ఆదుకునేందకు తాను ఎల్ల ప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. మా కుటుంబానికి రెండు దఫాలుగా రాజకీయ భవిష్యత్ ఇచ్చారని, ఈసారి కూడా నా కుమార్తె నూరి ఫాతిమాను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, వైసీపీ నాయకులు గోపి, ఖన్నా నూరుల్లా, రాజేష్, రమణారెడ్డి, నాగుల్ మీరా, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ రెడ్డి, సుబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ వృత్తి పవిత్రమైంది

- జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, ఆ వృత్తికి మరింతగా గౌరవం తెచ్చేలా కృషి చేయాలని జీజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం నర్సింగ్ ఫ్రెషర్స్ డే సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సింగ్ వృత్తిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోగులను ప్రేమగా పలకరించినప్పుడు వారిలో నూతన ఉత్తేజం కలుగుతుందని, ఈ వృత్తిని ఎంపిక చేసుకోవడం అభినందనీయమని అయన కొనియాడారు. నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం కూడా నేర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు బాధ్యతగా పంపించినప్పుడు వారి ఆశలను కూడా కాపాడాలన్నారు. ముందుగా నర్సింగ్ విద్యార్థులతో కళాశాల ట్యూటర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రాధికా, నర్సింగ్ సూపరింటెండె ంట్‌లు ఆషా సజని, గంగమ్మ, సమీనా, కిరణ్మయి పాల్గొన్నారు.

ఆర్జేడీని కలిసిన ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

విశాలాంధ్ర-గుంటూరు : పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.లింగేశ్వరరెడ్డిని ఆర్జేడి కార్యాలయంలో గుంటూరు, కృష్ణా జిల్లాల శాసన మండలి సభ్యులు కె.లక్ష్మణరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఉపాధ్యాయ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో జోన్‌ని ప్రథమ స్థానంలో ఉంచడానికి మీ అందరి సహకారం కావాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బీసీల చేతిలో జగన్ రెడ్డికి రాజకీయ సంహారం తప్పదు

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ ప్రభుత్వంలో అన్నివిధాలా మోసానికి, దగాకి గురైన బీసీల ఆగ్రహ జ్వాలలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి రాజకీయ సంహారం తప్పదని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు కోవెలమూడి నాని ఆధ్వర్యంలో బీసీ నాయకురాలు గల్లా మాధవి నేతృత్వంలో జయహో బీసీ సభకై ఏర్పాటు చేసిన వాహనశ్రేణిని ఏర్పాటుచేశారు. వీటిని మంగళవారం శ్రీనివాసరావుతోటలో టీడీపీ, జనసేన జెండాలు ఊపి ప్రారంభించారు. ఆళ్ళ గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశ చరిత్ర లోనే ఇంతవరకు జరగని స్థాయిలో జరుగుతున్న జయహో బీసీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారని తెలిపారు. గత ఎన్నికల్లో బీసీలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక వారికి జగన్‌రెడ్డి చేసిన ద్రోహం క్షమించరానిదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీ యువత, విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు అగ్రపీటం వేసేందుకు టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో 22వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ నాగూర్, జనసేన డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, ఆదాం, పాల్గొన్నారు.

47వ అంతర్జాతీయ గుడారాల పండుగ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు గోరంట్ల లోని హోసన్న మందిరం 47వ అంతర్జాతీయ గుడారాల పండుగ మహోత్సవాలు జరుగుతాయని పాస్టర్ అనిల్ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం సాయంత్రం హోసన్న మందిర ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడారాల పండుగ మహోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా భారతదేశంలోని నలుమూలల నుంచి భక్తులు రానున్నట్లు పేర్కొన్నారు. లక్షల మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో 10 వేల మంది వలంటీర్స్ స్వచ్ఛంధంగా వచ్చి సౌకర్యాలు రూపకల్పనలో తోడ్పడతారని ఆయన చెప్పారు. భక్తుల రాకపోకల విషయంలో ఆర్టీసీ ప్రత్యేకంగా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. నాలుగు రోజులు పాటు జరిగేమహోత్సవాలకు వచ్చే భక్తులు ఉండేందుకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. దేశ, విదేశాల నుంచి కూడా భక్తులు రాను న్నట్లు పేర్కొన్నారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ మహోత్సవాలలో లక్షలాది మంది పాల్గొని ప్రభుత్వ ఆశీస్సులు పొందాలని పాస్టర్ అనిల్ ఆకాంక్షించారు.

బాలలే బాలలకు మార్గదర్శకులు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: బాలల సంఘాలలో వున్న బాలలు చైతన్య వంతులై, సమస్యల్లో వున్న తోటి బాలలకు మార్గదర్శకంగా ఉండాలని మండల విద్యా శాఖాధికారి రమాదేవి అన్నారు. ప్రత్తిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం పారా సంస్థ ఆధ్వర్యంలో విద్యాప్రపంచ బాలల హక్కుల ఒడంబడికలో పొందుపరచిన హక్కుల సాధనలో భాగంగా నిర్వహిస్తున్న బాలల సంఘ సభ్యులు ఎంఈవోని కలిసి మాట్లాడటం జరిగింది. విద్యార్థులు మేము చదివే పాటశాలల్లో బాలల సంఘాలు ఏర్పాటు చేసుకుని, ప్రతి నెల ఒక సమావేశమై బాలలు ఎదుర్కొనే సమస్యల గురించి చర్చించుకోవడం ద్వారా వాటిని ధైర్యంగా పరిష్కరించుకుంటు న్నామన్నారు. ఉన్నత అధికారులకు తెలియచేస్తారని మండల విద్యాశాఖాధి కారికి బాలలు వివరించడం జరిగింది. పారా సంస్థ న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించడం జరిగింది. విద్యాశాఖాధికారి 2 లీలారాణి, పారా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ తురకా మంగయ్య, ఝాన్సీ లక్ష్మీబాయి మానవ హక్కుల క్లబ్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో పి.అనురాధ మంగళ వారం తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు, వివిధ శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

శ్రామికులకు అండగా వైసీపీ ప్రభుత్వం : మంత్రి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రానున్నది మన ప్రభుత్వమేనని, ఆటోనగర్ అభివృద్ధిని కొనసాగిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమ వారం పట్టణంలోని ఆటోనగర్ వర్కర్స్ అండ్ యూనియన్ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ ఆటోనగర్‌లో సీసీ రోడ్డు నిర్మించామన్నారు. విస్తీర్ణం పెంచేందుకు, అందుకు అవసరమైన వన రులు కల్పించేందుకు ఖచ్చితంగా కృషి చేస్తామన్నారు. యూనియన్ సభ్యులు ఆటోనగర్‌లోని పలు సమస్యలను మంత్రి అంబటి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ ఎన్నికల అనంతరం వైసీపీ ప్రభుత్వమే వస్తుందని, సమస్యలన్ని పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, ఆటోనగర్ వర్కర్స్ అండ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

రూ.2 కోట్ల ఎల్‌డబ్ల్యూఈ పథకం పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-దుర్గి : గ్రామంలో అంతరా యం లేని నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్ర మైన దుర్గి గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో జరిగే విద్యుత్ పనులకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా ఆ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. విద్యుత్ అధికారులు, వైసీపీ నాయకులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యం, జడ్పీటీసీ యల్లమంద, వెలిదండి గోపాల్, ఉన్నం పెద్దబాయి, కటకం గోపాల్, చినవెంకటయ్య, యార్డు డైరెక్టర్లు కపల వాయి సూర్యనారాయణ, చింతా చిన నరసింహారావు, ఈఈ జె.హరిబాబు, డీఈఈ ఎ.రామయ్య, ఏఈ ఎం.రాంబాబు, సొసైటీ ప్రెసిడెంట్ కటకం రాంమోహన రావు, విద్యుత్ సిబ్బంది, పాల్గొన్నారు.

వైసీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణం లోని వైయస్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం నందు మంగళవారం విను కొండ పట్టణం 12వ వార్డు తెలుగు దేశం పార్టీకి చెందిన 30 కుటుం బాలు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ లోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ వైసీపీ కుటుంబ సభ్యులని, వీరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని తెలిపారు.

స్వర్గీయ పి. రామ్మోహనరావు 19వ వర్ధంతి

విశాలాంధ్ర-వినుకొండ : ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు రాజీవ్ రత్న అవార్డు గ్రహీత, కార్మికరత్న స్వర్గీయ పి. రామ్‌మోహన్‌రావు 19వ వర్ధంతి వేడుకలు స్థానిక డిపో ఎదురు ఎన్. ఎం.యు యూనియన్ కార్యాలయం నందు మంగళవారం జరిగాయి. తొలుత రామ్మోహనరావు విగ్రహానికి డిపో గౌరవాధ్యక్షులు ఆర్. శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిపో కార్యదర్శి బి.శివ ప్రసాద్ నాయక్ అధ్యక్షత వహించగా, యూనియన్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ముప్పాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ రామ్మోహన్ రావు ఆర్టీసీ కార్మికుల కొరకు చేసిన సేవలను కొనియాడారు. ఆర్టీసీ ఇప్పటికీ ప్రైవేటుపరం కాకుండా కాపాడింది రామ్మోహనరావు మాత్రమే అని తెలియ జేశారు. వి. హనుమానాయక్, జూని యర్ అసిస్టెంట్, డిపో అధ్యక్షులు బి. సౌభాగ్యరాజు, పి నీలిమ, వైయస్‌రావు, కె.ఆర్.కె.రావు, గ్యారేజీ సెక్రటరీ రాఘవ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు కే. హనుమయ్య, పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్ సర్వీసుల ఏర్పాట్లు

విశాలాంధ్ర-వినుకొండ : మహాశివరాత్రి సందర్భంగా వినుకొండ నుండి వివిధ శైవ క్షేత్రాలకు ఈనెల 8వ తేదీ తెల్లవారుజాము నుండి ప్రత్యేక బస్ సర్వీసులు నడుపుతున్నట్లు వినుకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరావు నాయక్ మంగళవారం తెలిపారు. శివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వివిధ శైవ క్షేత్రాలకు. మొత్తం 67 బస్ సర్వీసులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. బస్ చార్జీలు రోజువారి చార్జీలేనని అదనపు చార్జీలు ఏమీ లేవని ఆయన తెలిపారు. కోటప్పకొండ 43 బస్సులు, శ్రీశైలం 13, త్రిపురా ంతకం 7, మన్నేపల్లి తండాకు 4 బస్ సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. అలాగే ఆర్టీసీ సిబ్బంది ఆయా ప్రాంతాలలో భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు రాకుండా బస్సులు ఎక్కేందుకు సహకరిస్తారని తెలిపారు. భక్తులు కూడా సిబ్బందికి సహకరించాల న్నారు. కాగా భక్తుల అవసరాన్ని బట్టి బుధవారం నుండే శ్రీశైలంకు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డీ.ఎం తెలిపారు.

కెరీర్ డిజైన్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో శంకరన్ వీడియో కానఫరెన్సహాల్ నందు 'కెరీర్ ఇన్ డిజైన్' కార్యక్రమం కలెక్టర్ ఆధ్వర్యంలో ఫుట్వేర్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఇండస్ట్రీ, మినిస్ట్రీ ఆఫ్ కామన్స్ అండ్ ఇండస్ట్రీ గవ్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా డిఆర్ఓ వినాయకంతో ఫుట్ వేర్ డెవలప్మెంట్ ఇండస్ట్రీ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో కెరీర్ డిజైన్ చేసుకోవటంలో స్టూడె ంట్, అన్ని రంగాలలోనూ యువత కోసం కెరీర్ డిజైన్ ఎలా చేసుకోవాలి, క్వాలిఫైడ్ డిజైనర్స్ నీ ఎలా రిక్రూర్ చేసుకోవాలి వారిని వెల్ వు క్వాలిఫైడ్ డిజైనర్స్‌గా ఎలా ఉయోగించుకోవాలో అవగాహన కలిగించడమైనది. విజువల్ డిజైనింగ్, గ్రాఫిక్ వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్, మల్టీ పబ్లికేషన్ డిజైన్స్ వంటి అంశాలు పై కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మెప్మా పిడి, డిఆర్‌డిఎ పీడీ, సోషల్ వెలఫేర్, ఫుట్ వేర్ డెవలోపెమెంట్ ఇండస్ట్రీ సభ్యులు, కమాండ్ కంట్రోల్ స్టాప్, స్కిల్ డెవలప్మెంట్ స్టాప్, కలెక్టరేట్ స్టాప్ తదితరులు హాజరైనారు.

ఆశ్రమంలో 8న శివకళ్యాణం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో మహాశివరాత్రి సందర్భంగా బాలా త్రిపురసుందరి సహిత మల్లికార్జున స్వామి వార్లకు శివ కళ్యాణం జరుగుతు ందని అశ్ర వంశ పారంపర్యం ధర్మకర్త మఠాధిపతి చింతాడ లలితాంబ మాతాజీ మంగళవారం తెలిపారు. ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాత్రి 11 గంటలకు లింగోద్భవ అభిషేకములు జరుగు తాయన్నారు. ఉదయం 10 గంట లకు రుద్రహోమం కళ్యాణం జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని అభిషేక, కళ్యాణ కార్యక్రమాలలో పాల్గొనిదలచినవారు 9491300312 నంబర్‌ని సంప్రదించాలని కోరారు.

స్థలం ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు పోయినవి

నారాలశెట్టి భానుచంద్రరావు తండ్రి శ్రీనివాస రావు అను నేను పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, మాదాల గ్రామ నివాసినై యున్నాను. అయితే నేను హక్కుదారుడునిగా ఉన్న ఇంటి ఖాళీ స్థలంకు చెందిన నెం: 120/1986గా గల లింకు డాక్యుమెంట్లు గత నెల 28న ఆటోలో ఇంటికి వెళుతుండగా కనపడకుండా పోయినవి. ఎంత వెతికినా కనబడటం లేదు ఎవరికైనా దొరికిన యెడల సెల్: 9680845118 నెంబర్‌కు తెలియజేయగలరు.

కోటప్పకొండ తిరునాళ్ళ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రసిద్ధ శైవ క్షేత్రమైన కోటప్పకొండలో ఈ నెల 8న నిర్వహి ంచనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధి ంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. మంగళ వారం ఉదయం కోటప్పకొండపై జిల్లా అధికా రులతో ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయు లతో మాట్లాడుతూ అన్ని స్థాయిలో ఎటువంటి ఇబ్బం దులు కలుగకుండా ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులందరూ ఆధ్యాత్మిక భావంతో దర్శనం చేసుకున్న విధంగా చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయ డం జరిగిందని గతం కన్నా మెరుగ్గా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మంచి నీరు అదేవిధంగా మరుగుదొడ్లు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు తెలి పారు. ప్రతి ఒక్కరూ ప్రశాం తంగా దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు, రెవెన్యూ సిబ్బంది మొత్తం కలిపి సుమారు 5000 మంది వరకు విధులు నిర్వహిస్తు న్నట్లు వెల్లడించారు. పోలీస్ సూపరింటెండెంట్ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 3000 మంది బందోబస్తు విధులు నిర్వహిస్తు న్నారన్నారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ నిధులు విడుదల చేయడం ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జేఎన్టీయూ రోడ్డును తిరుగు ప్రయాణానికి ఉపయోగించు కోవాలని ప్రభలు ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే వాటి స్థానాల్లో చేరుకునే విధంగా నిర్వా హకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉత్స వాల సమయంలో ప్రజలను రెచ్చగొట్టే పాటలు, రాజ కీయ సమస్యలు సృష్టించే పాటలను వేయవద్దని ఆయన కోరారు. కాలి నడకన వెళ్లే భక్తులకు మెట్ల మార్గం సులువైందని ఘాట్ రోడ్లో అనుమతి లేదని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా ఘాట్ రోడ్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి తెల్లవారుజాము అయిదు గంటల వరకు ఉత్స వాలలో భక్తులందరూ సహనం వహించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేటట్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలమంద, పిట్లూరివారి పాలెం రోడ్డు లను ప్రబల రాకకు జేఎన్టీయూ రోడ్లను తిరుగు ప్రయా ణానికి వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, రెవెన్యూ అధికారి వినాయక, రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజ, ఆలయ ఈవో శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ శాశ్వత త్రాగునీటి పథకానికి తూటు

విశాలాంధ్ర-వినుకొండ : కమీషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లను వెనక్కి పంపిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు.. మంగళ వారం ఇంటింటి కొళాయి, స్వచ్ఛమైన త్రాగునీటి పథకం పనులను పరిశీలించిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్య క్షులు, మాజీ ఎమ్మెల్యేల జీవి ఆంజనేయులు పల్నాడు జిల్లాలో మాచర్ల, వినుకొండ, పిడుగురాళ్ల త్రాగునీటి సమస్య పరిష్కారానికి నాడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్య నాయుడు చుట్టూ తిరిగి అంచనాలు వేయించి 381 కోట్లు 2018లో నిధులు మంజూరు చేయించాము. పథకం నిర్మాణా నికి పనులు కూడా ప్రారంభించాం. వైసీపీ ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ పేరుతో ఎమ్మెల్యేలు కమిషన్ల కోసం కాంట్రాక్టర్లును బెదిరించి తరిమి వేయడంతో పనులు నిలిచిపోయాయి అని జీవి అన్నారు. శాశ్వత ప్రాథమిక పథకాన్ని నిలిపివేసి అనధికారికంగా చెరువు కట్టలు వెడల్పు చేసి మురికి నీళ్లను సరఫరా చేస్తున్న దుర్మార్గుడు ఎమ్మెల్యే. 161 కోట్ల శాశ్వత త్రాగునీటి పథకం పనులు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. సింగర చెరువు పనులు, అధికారుల అనుమతుల వివరాలను మునిసిపల్ అధికా రులు బహిరంగంగా వివరించాలి అని జీవి అన్నారు. శాశ్వత త్రాగునీటి పథకాన్ని అడ్డుకున్న ఎమ్మెల్యే మోసాలను బయటపెట్టాలి. వెంటనే శాశ్వత త్రాగునీటి పథకం పనులు ప్రారంభించి పూర్తి చేయాలి అని జీవి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పటాన్ అయుబ్ ఖాన్, పీవీ సురేష్ బాబు, టీడీపీ నాయకులు, టీడీపీ నాయకులు పల్ల మీసాల దాసయ్య, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వంకాయలపాటి పేరయ్య, దస్తగిరి, కౌన్సిలర్లు వాసిరెడ్డి లింగమూర్తి, పులి నాగరాజు, గంధం సుబ్బారావు, సోమేపల్లి శ్రీనివాసరావు, తోమాటి కాశి జిమ్ జాని, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు చౌకబారు మాటలకు స్వస్తిపలకాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : రాష్ట్రంలో వైసీపీ నేతలు తెలుగుదేశం-జనసేన పొత్తుపై చౌకబారు మాటలు మానుకోవాలని జనసేన పార్టీ రామ కృష్ణ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెద కూరపాడు జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనేక రకాలుగా పొత్తులపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం-జనసేన కూటమి అధికారం చేపట్టడం తథ్యమని రామకృష్ణ అన్నారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు మల్లెల వెంకట చలపతిరావు మాట్లాడుతూ 2024లో టీడీపీ-జనసేన గెలవడం తథ్యమని రాష్ట్ర అభివృద్ధి కోసమే జనసేన నేత పవన్ కళ్యాణ్ కలిసొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో వాక అఖిల్, శివ నాగేశ్వరరావు, సురేష్, శాఖమూరి శ్రీనివాసరావు, మట్ట వీరభద్రరావు, పాల్గొన్నారు.

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్

విశాలాంధ్ర-రెంటచింతల: రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసి వ్యవసాయానికి నాణ్య మైన విద్యుత్ సరఫరా చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో వైసీపీ ప్రభు త్వం చర్యలు తీసుకుందని అందులో నూతన విద్యుత్ సబ్ స్టేషన్లుకు శ్రీకారం చుట్టారని ప్రభు త్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మండలంలోని జెట్టిపాలెంలో రూ.4.50 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల కల యైన విద్యుత్ స్టేషన్‌ను ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. సబ్ స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్ సమస్యలు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో ఏఈ మస్తాన్ వలీ, జడ్పీ వైస్ చైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, సర్పంచ్ దావులూరి నాగమ్మ, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మమండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, పల్నాడు జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ పమ్మి సీతారామి రెడ్డి, కుందూరు పేరెడ్డి, మేకపోతుల శివారెడ్డి, మేకపోతుల బూరెడ్డి, ఈశ్వర రెడ్డి, శీలం అంజయ్య, అల్లం ప్రతాప్ రెడ్డి, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

లంబాడీ హక్కుల సాధన కోసం నిరాహార దీక్ష

విశాలాంధ్ర-విజయపురిసౌత్: లంబాడీ హక్కుల సాధన కోసం రిజర్వేషన్ పరిరక్షణ సమితీ జాతీయ అధ్యక్షుడు ధానావత్ సైదానాయక్ ఆధ్వర్యంలో మాచర్ల మండలం పెద్ద అనుపు చెంచుకాలనీలో మంగళవారం నిరాహార దీక్ష చేపట్టారు. సైదా నాయక్ మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రంగా ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నా శాసనసభ, పార్లమెంట్ సీట్లలో ఒక్క సీటు కూడా రిజర్వేషన్ ప్రకారం సుగాలీలకు కేటాయించలేదని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి సుగాలీలకు కేటాయించాలని, 2030 వరకు ఉన్న రిజర్వేషన్ కాలాన్ని 2060వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. సుగాలీలు లంబాడీ హక్కుల సాధక కోసం పోరాటాన్ని ఉద్రితం చేయాలని సూచించారు. కార్యక్రమంలో లాలూ నాయక్, లష్కర్ నాయక్, గోపి నాయక్, రెడ్యానాయక్ పాల్గొన్నారు.

బీఎల్వోలకు శిక్షణ

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో అసెంబ్లీ నియోజకవర్గం బిఎల్‌వోల శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అమరావతి, బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల బిఎల్ వోలు హాజరయ్యారు. ఈవీఎం మిషన్ వాడే విధానంపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, తాసిల్దార్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సత్తెనపల్లి పురవీధులలో పోలీసు కవాతు

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : ఎన్నికలు సమీపి స్తున్న నేపథ్యంలో సత్తెనపల్లి డీఎస్పీ, సర్కిల్ ఇన్ స్పెక్టర్స్, పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ బలగాలతో పట్టణ వీధులలో మంగళవారం కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సహకరించాల్సిందిగా పోలీస్ అధికారులు ప్రజలకు సూచనలు చేశారు.

శ్రీనివాసరావుకు మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో కరెంటు సెక్షన్‌లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురైన కొక్కెర శ్రీనివాసరావును సీఐటీయూ మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడి వలన ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని ఇంజనీరింగ్ విభాగంలో అమలు చేయాలని, శ్రీనివాసరావుకు మెరుగైన వైద్యం అందించి, కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

టీడీపీ అంతా దొరల పాలన- వైసీపీ పేద ప్రజల పాలన

విశాలాంధ్ర-వినుకొండ : ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా కొనసాగిన జీవీ ఆంజనేయులు పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కారం చేయలేని దద్దమ్మగా మిగిలిపోయా రని. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ఘాటుగా విమర్శించారు. మంగళవారం సాయంత్రం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి పథకం తాను పూర్తి చేయలేదని జీవి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2022లో తాము పైపులైను పనులు ప్రారంభించామని అది కూడా తెలియని జీవి అమాయ కత్వాన్ని చూస్తే జాలేస్తుంది అన్నారు. జీవి ఐదేళ్ల పాలనలో టాంకర్లతో త్రాగు నీటిని సరఫరా చేసి మున్సిపాలిటీ నుండి లక్షలాది రూపాయలు అందుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. జీవి ఎక్కడ అభివృద్ధి చేశారో చూపాలని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సవాల్ విసిరారు. చంద్రబాబును విమర్శిస్తే గావు కేకలు పెడుతున్న జీవీ ఆయన పక్కన నాయ కులు. ముఖ్యమంత్రిని జగన్ రెడ్డి సైకో. అని ఎందుకు సంబోధిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నిం చారు. చంద్రబాబు వల్లే కోడెల మృతి చెందాడని ఆయన మృతదేహాన్ని అడ్డం పెట్టుకొని చంద్రబాబు నాటకాలు ఆడాడని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుకు ఒక్క ఎంపీ మాత్రమే కాదని ముఖ్యమంత్రి కృషి వల్ల అనుమతులు లభించి శంకుస్థాపన చేయడం జరిగిందని. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు జగన్మోహన్‌రెడ్డి ఆనాడు టికెట్ ఇస్తేనే కదా ఎంపీ అయ్యిందని ఎమ్మెల్యే అన్నారు.పట్టణంలో త్రాగునీటి పథకం పనులు 40% పూర్తయ్యాయని కొందరు కాంట్రాక్టర్లు కోర్టుకు వెళ్లిన కారణంగా ఆటంకాలు గలిగాయని ఆయన అన్నారు. వినుకొండ అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో ప్రజలు తెలుసుకున్నారని. రానున్న ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టనున్నారని అంజిరెడ్డి అన్నారు. ఈ జెడ్పీటీసీ స్వేనాం, యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయం

విశాలాంధ్ర-వినుకొండ : ఈ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభు త్వానికి సలహాలు ఇవ్వాల్సింది పోయి అనవసరమైన రాజకీయాల విషయాల గురించి మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీలు వేధిస్తూ, ప్రతిపక్ష పార్టీ నాయకులు పై తప్పుడు కేసులు పెట్టించి పైచాక ఆనందం పొందుతున్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో రాక ముందు మద్యాన్ని నిషేధి స్తాను చెప్పిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాన్ని ఈ రాష్ట్రవ్యాప్తంగా ఏరులై పారిస్తున్నారు. ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ మేము మరల ఈసారి అధికారంలోకి వస్తే ఓన్లీ స్టార్ హోటల్ మాత్రమే మద్యాన్ని ఇవ్వడం జరుగుతుంది అని చెప్పి ఎలక్షన్స్ ముందు అబద్ధపు మాటలు చెబుతున్నాడు. రాష్ట్ర ప్రజలు ఎవరు మీ మాటలు నమ్మే పరిస్థితి లేదని వీరగంధం ప్రశాంత్ తెలిపారు.

భాధిత కుటుంబానికి సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మండలం, పిట్టమండ గ్రామం, ఎస్సీ కాలనీకి చెందిన తంబళ్ల వీరాంజనేయులు నివాస ముంటున్న ఇళ్లు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. అది తెలుసు కున్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోను గుంట్ల లీలావతి వంట సామగ్రి మరియు రైస్ బ్యాగ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలుసుపాడు స్మశానంలో బోర్ వెల్

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని బలుసుపాడు స్మశానంలో పంచాయితీ నిధులతో బోర్ వెల్ వేయించినట్లు సర్పంచ్ నల్లమేకల సాంబశివరావు తెలిపారు. బోర్ రిగ్గింగ్ పనులను గ్రామ పెద్దలు గంటా పాపయ్య, బండి అప్పారావు, శ్రీపతి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ నిధులతో స్మశానంలో ప్రజల అవసరాల కోసం గ్రామ పెద్దల సహాయ సహకారాలతో బోర్ వెల్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మంగళవారం ప్రపంచ సుస్థిర శక్తి దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేకల రవీంద్ర బాబుతో కలిసిన ఎగ్జిబిషన్‌ను ప్రారం భించి మాట్లాడారు. విద్యార్థు లలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటు వంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రపంచ సుస్థిర శక్తి దినోత్సవం ను సూచిస్తూ సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, ఎలక్ట్రికల్ ఎనర్జీ, న్యూక్లియర్ ఎనర్జీకి సంబం ధించిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. స్కూల్ డైరెక్టర్ మేకల శేషకుమారి, సాయి శ్రీకర్, కళ్యాణి, అప్పా బాధ్యులు సురేష్, భాను ప్రసాద్, నర్రా రాజేష్, పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో 100 మీటర్లు పొడవుతో, సుమారు రూ.9 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే మంగళవారం శంఖుస్థాపన చేయ డం జరిగింది. వారం రోజుల్లోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు.

వినుకొండ చిత్రకారుడు జెస్టిస్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర-వినుకొండ : రాజమండ్రి ఆదిత్య డిగ్రీ కళాశాల ఆవరణలో రాజమండ్రి సీనియర్ పాత్రికేయులు, తెలుగు మాస్టారు సుదర్శన్ నిర్వహిస్తున్న "ప్రజా పత్రిక" 97 వ వార్షికోత్సవం సందర్భంగా వినుకొండకు చెందిన ప్రముఖ చిత్రకారులు వజ్రగిరి జెస్టిస్ గీసిన 20 చిత్రాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను ఒంగోలు బ్యాలాటీచర్, వజ్రగిరి విజయ వర్ధన్, చిత్రకారులు వెంకట రమణ సమీక్షించారు. పట్టణానికి చెందిన ప్రముఖులు, కళాకారులు, డాక్టర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్స్, ప్రిన్సిపాల్స్, వివిధ రంగాల ప్రముఖులు, కళాభిమానులు చిత్రాలను వీక్షించారు. తదనంతరం జరిగిన సభలో వక్తలు జెస్టిస్ గీసిన చిత్రాలను ఎంతగానో ప్రశంసించారు. వినుకొండ విశ్వ వ్యాప్తంగా గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించిన గుర్రం జాషువాను గుర్తు చేస్తూ.. అదే గడ్డపై నివసిస్తున్న జస్టిస్ సామాజిక స్పృహ ఉన్న ఎంతో గొప్ప చిత్రకారుడిగా రాణిస్తు న్నారని అభినందనలు తెలిపారు. జెస్టిస్ గీసిన చిత్రాలపై క్విజ్ నిర్వహించి బహు మతులను అందజేశారు. దాదాపు 100 మంది సీనియర్ సిటిజన్స్ పాల్గొన్న జెస్టిస్‌కు పౌరసన్మానం చేశారు. ప్రముఖులు, కవులు రచయితలు, కళాకారులు, పాస్టర్లు, ఉపాధ్యాయులు, వివిధ కళా సంస్థల ప్రతినిధులు అభినందించారు. భవిష్యత్తులో వినుకొండకు గొప్పపేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలన్నారు.

బీసీ సదస్సుకు బయలుదేరిన తమ్ముళ్లు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మంగళగిరి లో జరుగుతున్న జయహో బీసీ సద స్సు, సమగ్ర బీసీ డిక్లరేషన్ సదస్సుకు సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బీసీనాయకులు, కార్యకర్తలు బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపీ గుంటూరు నగర మాజీ మేయర్, సత్తెన పల్లి నియోజకవర్గ యువనాయకులు కన్నా నాగరాజు ప్రారంభించారు. నాగరాజు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి టీడీపీ పార్టీతోనే సాధ్యమన్నారు. వెనుకబడిన వర్గాల మూలాన్ని తెలుగుదేశానికి అండగా ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్ ఇవ్వటం వారిపట్ల పార్టీకి ఉన్న విశ్వాసమన్నారు. వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ మండల నాయకులు పల్లెల గోవిందరెడ్డి మృతి

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్ర మైన రొంపిచర్లకు చెందిన టీడీపీ మం డల నాయకులు పల్లెల గోవిందరెడ్డి(56) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన గత కొద్ది రోజులుగా గుండె పోటుతో బాధపడుతూ హాస్పిట ల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. కాగా ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరస రావు పేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు, టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్, పలువురు టీడీపీ, వైసీపీ నాయకులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబము గ్రామాభివృద్ధికి చేసిన సేవ లను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కురు గంటి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు పచ్చవ రవీంద్రబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, కార్యదర్శి పల్లెల నాగిరెడ్డి, టీడీపీ మండల నాయకులు కల్లి మల్లారెడ్డి, మాదినీడి అంజయ్య, కోనేటి నరసింహారావు, నెల్లూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్థానిక 28వ వార్డుకు చెందిన చామర్తి ఆంజనేయులు(చిన్న), బల్లగిరి నరసింహారావు, కురిచేటి శివయ్య, సత్తెనపల్లి కృష్ణ, సత్తెనపల్లి శ్రీను, కురిచేటి నాసరయ్య, బలుసు పాటి వెంకయ్య వీరి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 150 రజక కుటుంబాలు మాజీ మంత్రి సత్తెన పల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో దేశం పార్టీ కండువా కప్పుకున్నారు.గుంటూరు నగర మాజీ మేయర్, సత్తెనపల్లి నియోజకవర్గ యువనాయకులు కన్నా నాగరాజు వారికి పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. రాబోయే ప్రభుత్వంలో సముచితమైన స్థానం ఉంటుందని తెలిపారు. కన్నాను రజిక నేతలు సత్కరించారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త నాగిరెడ్డిపల్లి గ్రామంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలం లోని కొత్త నాగిరెడ్డిపల్లె గ్రామంలో జ్వరాలు ఉన్నాయన్న సమాచారంతో ముందస్తుగా మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు అయిన వోలు సెక్టార్ వైద్యాధికారి షేక్ వహిదా రెహమాన్ తెలిపారు. గ్రామ ంలో ఇంటింటికి తిరిగి ఇంటి ఆవరణలో ఉన్న నీటితొట్లను, డ్రైనేజ్ కాలువలను పరిశీలించి దోమలు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఎబెట్లు, మలాథిన్ పౌడర్ పిచికారి చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరం నిర్వహించి జ్వరాలు ఉన్న వారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి నమూనాలను ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. గ్రామస్తులకు వారి అవసరాలను బట్టి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మలేరియా హెల్త్ సూపర్‌వైజర్ బాలస్వామి, సిహెచ్ఓ మేరీవాణి, హెల్త్ అసిస్టెంట్ కంచర్ల వెంకట్రావు, వందనం సురేష్, ఏఎన్ఎం వెంకటరమణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

విశాలాంధ్ర-దుర్గి : అమ్మవారి తిరునాళ్ళకు వచ్చే భక్తులకు మెరుగైన సదుపా యాలు కల్పిస్తా మని ఆలయ సహాయ కమిషనర్ పి.సైదమ్మ బాయ్ అన్నారు. దేవ స్థానం ముఖమండపంలో మంగళవారం ఈ నెల 24వ తేదీన జరిగే తిరునాళ్ళలో భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, ఏర్పాట్లు గురించి మండలస్థాయి అధికారులతో మొదటి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. రెవిన్యూ, ఆరోగ్య, రవాణా, అగ్నిమాపక, పోలీసు శాఖ, శానిటే షన్ శాఖల అధికా రులు పాల్గొని తమ తమ శాఖల పరిధిలో భక్తులకు కల్పించాల్సిన సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఫణీంద్ర కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ రెహమాన్, వీఆర్వో కిరణ్, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు ఫ్యాన్లు బహుకరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం పూర్వ విద్యార్థులు 12 ఫ్యాన్లు బహుకరించారు. పాఠ శాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు బీఎం సుభాని మాట్లాడుతూ పాఠశా లకు పూర్వవిద్యార్థులు సేవా దృక్పథంతో ఫ్యాన్లు బహుకరించటం అభి నందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృ ద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.17 వేల విలువ జేసే 12 ఫ్యాన్లు అందజేశారు. విద్యార్థులు నిర్వ హించిన క్విజ్ పోటీలో గెలుపొందిన వారికి కూడా పూర్వ విద్యా ర్థులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ తవనంరామిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, సైదయ్య, గ్రామ పెద్దలు సాగి రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

Form No.INC-26

Advertisement to be published in the newspaper for the change of registered office of the company from one state to another

Before the Central Government

South East Region

In the matter of the Companies Act, 2013, Section 13(4) of the Companies Act, 2013, and Rule 30(6) (a) of the Companies (Incorporation) Rules, 2014, AND In the matter of **MAANG CAREERS (OPC) PVT LTD** having its registered office at **D.NO.2-98/2, LINGAMGUNTLA, KAVURU, ANDHRA PRADESH, INDIA-522616** (The state of Andhra Pradesh), Petitioner Notice is hereby given to the General Public that the company proposes to make application to the Central Government under section 13 of the Companies Act, 2013 seeking confirmation of alteration of the Memorandum of Association of the Company in terms of the special resolution passed at the Extraordinary general meeting held on **26th February, 2024** to enable the company to change its Registered office from "State of **Andhra Pradesh**" to "State of **Karnataka**".

Any person whose interest is likely to be affected by the proposed change of the registered office of the company may deliver or cause to be delivered or send by registered post his/her objections supported by an affidavit stating the nature of his/her interest and grounds of opposition to the **Registrar of Companies, 29-7-33, First Floor, Vishnuvardhanarao Street, Suryaraopet, Vijayawada -520002, Andhra Pradesh,** within Fourteen days from the date of publication of this notice with a copy of the applicant company at its registered office at the address mentioned below:

For and on behalf of the Applicant
Mrs.**GUNTI VANI,** Director
MAANG CAREERS (OPC) PVT LTD,
D.NO.2-98/2, LINGAMGUNTLA, KAVURU,
ANDHRA PRADESH, INDIA-522616

Date: 5th March, 2024
Place: Kavuru